# సకల జనుల సంబురం

- బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో పై సర్వత్రా హర్షం
- పేదలకు అండగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు
- సౌభాగ్యలక్ష్మి, సిలిండర్ ధర తగ్గింపుపై మహిళల ఆనందం
- పింఛన్ల పెంపుపై హర్షం వ్యక్తంచేస్తున్న దివ్యాంగులు, ఆసరా లబ్ధిదారులు



సోమవారం కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి వీజీగౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**భారత** రాష్ట్ర సమితి అధినేత, సీఎం కేసీఆర్ ఆదివారం ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోపై ఉమ్మడి జిల్లా ప్రజలు, లబ్ధిదారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది సకల జనుల సంక్షేమాన్ని కాంక్షించే మ్యానిఫెస్టోగా అభివర్ణించారు. నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని మరోసారి మ్యానిఫెస్టో ద్వారా తేల్చి చెప్పారని అభిప్రాయపడుతున్నారు. పంట పెట్టుబడి సాయం రూ.16వేలకు పెంచుతామని ప్రకటించడంపై రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు. ఆసరా పింఛన్లు రూ.5వేలకు, దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6వేలకు పెంచడంపై ఆయా వర్గాలు సంబురాలు జరుపుకొన్నారు. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, కేసీఆర్ బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్ తదితర హామీలపై సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

## పేద ప్రజలకు మేలు చేసేలా ఉన్నది..



ఆర్మూర్, అక్టోబర్16: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అన్నివర్గాల ప్రజలకు మేలు చేసేలా ఉన్నది. అగ్రవర్ణాల పేదలకు మ్యానిఫెస్టోలో పెద్దపీట వేశారు. అర్హులైన వారికి రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పడం హర్షణీయం. రైతులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు మేలు చేకూర్చనున్నది. కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ హామీల కన్నా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఆచరణయుక్తంగా ఉన్నది.

**-పోల సుధాకర్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి, ఆర్మూర్**

## కేసీఆర్ అంటేనే.. కొండంత అండ..



వర్ని, అక్టోబర్ 16: దివ్యాంగులకు సీఎం కేసీఆర్ అంటేనే కొండంత అండ. గతంలో ఎలాంటి హామీ ఇవ్వకుండా రూ.3016 పింఛన్ ఇచ్చిండు. మొన్నటికి మొన్న కూడా రూ.4016కి పెంచిండు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే రూ.6వేలకు పెంచుతామని మ్యానిఫెస్టోలో ప్రకటించిండు. సీఎం కేసీఆర్ రూ.6వేల పింఛన్ ఇస్తాడనే నమ్మకం ఉన్నది.

**- సబావత్ గోపాల్, దివ్యాంగుడు, వర్ని**

## బీమా.. పేదకుటుంబాలకు ధీమా



మోర్తాడ్, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ అన్నివర్గాల సంక్షేమం గురించి ఆలోచిస్తుంటారు. సంచలన నిర్ణయాలతో తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా ఉంచారు. ఇప్పుడు ప్రకటించిన మ్యానిఫెస్టోలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారికి బీమా ప్రకటించడం సంతోషకరమైన అంశం. దీంతో ఎన్నో పేదకుటుంబాలకు ధీమా కలిగించినట్లయ్యింది. ఇది ఎవరూ ఊహించని నిర్ణయం. రైతు బీమాతో ఎంత ప్రయోజనం చేకూరుతుందో అదేవిధంగా తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉన్నది. ఆపద సమయంలో అండగా ఉండేలా బీమా పేద కుటుంబాలకు ధీమా కానున్నది.

**- జోగ నాగేశ్, సుంకెట్**

## రైతులకు మరింత మేలు..



ఆర్మూర్, అక్టోబర్16: బీఆర్ఎస్ అంటేనే రైతుల పార్టీ. తొమ్మిదేండ్ల పాలనలో రైతుబంధు, రైతుబీమాతో రైతుల స్థితిగతులు ఎంతగానో మారాయి. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో రైతుబంధు పథకం కింద ఎకరానికి రూ.10వేల నుంచి రూ.16వేలకు పెంచడం ఆనందంగా ఉన్నది. ఎకరానికి రూ.12వేల చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16వేల వరకు చెల్లిస్తామని చెప్పడం గొప్ప విషయం. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను స్వాగతిస్తున్నాం.

**- ఈ. గంగాధర్, రైతు, గోవింద్‌పేట్, ఆర్మూర్**

## కేసీఆర్.. మాట తప్పడు



ముప్కాల్, అక్టోబర్ 16: మా ఇంటి పెద్ద కొడుకు కేసీఆర్ మాట ఇస్తే తప్పడు. మడిమ తిప్పనోడు కేసీఆర్ సారు. పోయిన సారి పింఛని రూ.2016 ఇచ్చిండు, అంతకు మునుపు రూ.1000 ఇచ్చి మాటను నిలబెట్టుకున్నడు. ఇప్పుడు కూడా చెప్పింది చేస్తాడనే నమ్మకం మాకున్నది. మళ్లీ కారుకే ఓటేస్తాం.. సారును గెలిపించుకుంటాం. కాంగ్రెసోళ్లు, బీజేపోళ్లు మాటలు చెప్తరు కానీ, పింఛన్లు పెంచరని మాకు తెలుసు.

**- చాట్ల అన్నపూర్ణ, ముప్కాల్**

## మహిళల సంక్షేమానికి కృషి..



కామారెడ్డి,అక్టోబర్ 16 : మహిళలు అన్నిరంగాల్లో ముందుంటున్నారు. కానీ ఏ ప్రభుత్వం కూడా మహిళలకు సరైన స్థానం కల్పించలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోకి వస్తే మహిళా సంఘాలకు భవనాలు కట్టిస్తామని మ్యానిఫెస్టోలో చేర్చడం అభినందనీయం. మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారు. సిలిండర్ ధర సైతం తగ్గిస్తామని చెప్పడం మహిళలకు శుభవార్తే. పింఛన్లను కూడా పెంచుతూ మ్యానిఫెస్టోలో పెట్టడం సంతోషకరం.

**- డి.భారతి, కామారెడ్డి**



## మంత్రి వేములకు పరామర్శ

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో సోమవారం రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, సమాచార శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్‌తో పాటు పలువురు పరామర్శించారు. ఈ సందర్భంగా మంజులమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

– వేల్పూర్, అక్టోబర్ 16

## వరద కాలువతో అనేక ప్రయోజనాలు

ముప్కాల్, అక్టోబర్ 16: ఎస్సారెస్పీ నుంచి నిర్మించిన వరద కాలువతో ప్రజలకు ఏమైనా సమస్యలున్నాయా అని అధికారులు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముప్కాల్ శివారులో వరద కాలువ కాళేశ్వరం జలాల రివర్స్ పంప్‌హౌస్ వద్ద కాలుష్య నియంత్రణ మండలి నిజామాబాద్ ఆధ్వర్యంలో వరద కాలువ నిర్మాణంపై ప్రజాభిప్రాయాలను సోమవారం సేకరించారు. అదనపు కలెక్టర్ యాదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరద కాలువతో అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయన్నారు. వరద కాలువలో ఏడాదంతా నీరు నిల్వ ఉండడంతో ఆయకట్టు రైతులకు ఎంతో ఉపయోగంగా మారిందని అన్నారు. 2.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించాలనే లక్ష్యంతో ఈ కాలువను నిర్మించారని తెలిపారు. అందులో భాగంగానే గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్మించారన్నారు. అనంతరం ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకం పంప్ హౌస్‌లను రైతులతో కలిసి పరిశీలించారు. కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీర్ ప్రసాద్ కృష్ణ, వరద కాలువ ఈఈ, ఏఈఈ రామారావు, తహసీల్దార్ వనజారాణి, గిర్దావర్ గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.



పంప్‌హౌస్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, DUVVAKA LASMANNA R/o. 7-20, Ramadugu, Dharpally, Nizamabad T.S. Change my new name as BOMMENA LASMANNA S/o. BOMMENA GANGARAM

NTZ-321148

**CHANGE OF NAME**

★I, ANUGU RAJESHWAR REDDY, H.No 1-1, Fathepoor, Armoor, (D) Nzb. Changed my surname/Name as ANUGU RAJESH-WER S/o. ANUGU DHARMARAJ

NTZ-318439

**CHANGE OF NAME**

★I, CHILKA DHARMA PURI, H.No 3-58, Dharmora, Morthad, (D) Nzb. Changed My Surname/Name as CHILUKA DHARMAPURI, S/o. CHILUKA POSHETTY

NTZ-318439

**CHANGE OF NAME**

★I, NOMULA SYAMALA, H.No. 5-29/1, Bussapur, Mendora, (D) Nzb. Changed my surname/Name as NOMULA POGULA SHYAMALA W/o.NOMULA POGULA RAMESH

NTZ-318438

**CHANGE OF NAME**

★I, BADDHAM GANGADHAR, H.No.1-31, Pachalanadukuda, Velpoor, (D) Nzb. Changed my surname/Name as BADDAM GANGADHAR S/o.BADDAM GANGARAM

NTZ-318438

**WANTED**

★LAB TECHNICIANS/ NIGHT DUTY LAB TECHNICIANS, Contact No.98481 75581, 93466 05125

NTZ-308993

**CHANGE OF NAME**

★I, VELMA BOJAMMA, H.No.1-91, Magdi, Armoor, (D) Nizamabad Changed my surname/Name as VELMA BHOJAMMA W/o.VELMA PEDDA GANGAREDDY

NTZ-318438

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే